# GETA SEMINAR on
# *Success Tips for 10th Class Students*

## సంస్కృతం

- **Mr. Alluraiah,** GEMS, Chirala.

1. సంస్కృతం వ్రాసే వారు దేవనాగరలిపి లోని ప్రశ్నను అర్థం చేసుకొని తగిన సమాధానం వ్రాయవలెను. కథను మొత్తంగా అవసరం లేకుండా వ్రాయరాదు.
2. శ్లోకాలు వ్రాయుటలో పాదభంగం లేకుండా జాగ్రత్త వహించాలి.
3. సంధులు వ్రాయునపుడు సంధత (కలిపి వ్రాయాలి) విఘటయత (విడదీసి వ్రాయాలి) జాగ్రత్తగా గమనించాలి.
4. వచనాంతరములలో శబ్దాలు, ధాతులు ఇవ్వబడతాయి. వాటిని వరుస క్రమంలోనే వ్రాయాలి.
5. విగ్రహ వాక్యములను వ్రాయునపుడు సమాసం పేరు అవసరం లేదు. చక్కగా చదవండి, బాగా రాయండి మంచి మార్కులు పొందండి.

## తెలుగు

- **Mr. Alluraiah,** GEMS, Chirala.

1. "రాత మార్చుకో తలరాత మార్చుకో" చక్కని చేతి వ్రాత చాలా అవసరం. జవాబు వ్రాయటంలో మంచి చేతి వ్రాత చాలా ముఖ్యం.
2. సమాధానాలు వ్రాయునప్పుడు పదానికి పదానికి తగిన ఎడం లైనుకి లైనుకి తగిన ఎడం పాటిస్తూ స్పష్టంగా తగిన విధంగా వ్రాయాలి.
3. అక్షర దోషాలు, వ్యాకరణ దోషాలు లేకుండా జవాబు అడిగినంత వరకు స్పష్టంగా వ్రాయవలెను.
4. సమాధానములు గ్రాంధిక భాషలో కాని, వ్యవహారిక భాషలో కాని వ్రాయవచ్చు.
5. సమాధానములు వ్రాయునపుడు విభాగం నెంబరు, ప్రశ్న నెంబరు స్పష్టంగా వ్రాయవలెను.
6. సమాధానములు వ్రాయునపుడు అడగని సమాచారం అదనంగా వ్రాయుట తగని పని.
7. సమాధానములలో ముఖ్యమనుకున్న విషయాలు (అండర్ లైన్) గీత గీయుట మంచిది.
8. వ్యాకరణం (బిట్ పేపర్) వ్రాయుటలో ఎటువంటి కొట్టి వేతలు యుండరాదు.
9. పద్య పూరణలో పాదభంగం లేకుండా వ్రాయుట చాలా అవసరం.
10. గణ విభజనలో యతి స్థానమును గీత గీయుట ద్వారా గుర్తించవలెను.
11. వ్యాసరచనలో ఉపోద్ఘాతము, వ్యాసవిషయం ఉపసంహారం వంటివి (పదములు) ప్రముఖముగా కనిపించవలెను.
12. లేఖా రచనలో విరామ చిహ్నాలు (కామా, ఫుల్ స్టాప్) వంటివి తప్పని సరిగా యుండవలెను.

**ఉప వాచకం**

1. ఉప వాచకం మొత్తం కథ మొత్తం కాకుండా అడిగిన ప్రశ్నకు అడిగినంత వరకే సమాధానం వ్రాయవలెను.
2. అవసరాన్ని బట్టి పేరా విభజన పాటించవలెను.

# GETA SEMINAR on
## *Success Tips for 10th Class Students*

**హిందీ**

**- Mr. Suresh,**
DRR Eng. Med. School, Ongole.

Part A में **Section - I** के लिए Important Qns.

1. तुलसी ने संत का क्या लक्षण बताया?
2. तुलसी ने नीच की तुलना सांप से क्यों की?
3. तुलसी ने अपने को चातक क्यों माना है?
4. रहीम ने दुर्गुणी का क्या स्वभाव बताया है?
5. रहीम के अनुसार सच्चा मित्र कौन है?
6. राहुल आकाश ने क्यों घुमना चाहता है?
7. भगवान की स्तुती करने में कवइत्री क्यों असमर्थ है?
8. मानव जीवन में सुख - दु:ख का बँटवारा क्यों आवश्यक है?
9. भरत-भूमि की क्या हालत है?
10. जनमेजय ने क्यों नागों की हत्या करना आरंभ किया?
11. राजा जनमेजय ने नाग यज्ञ क्यों रोक दिया?
12. धनी बाप का बैंटों कैसा था?
13. गाँव क्यों भारत की रीद है?
14. सुरराज के शस्त्र का नाम क्या है? वह किनकी हाडियों से बना?

**Section - II, Section - III Easy poetry :** राहुल की कल्पना सुख-दु:ख ठुकरो दो या प्यार करो

Prose : भारत में कृषि Qns. 3,4

गाँधीजी के व्यायाम संबंधी विचार - सागर और मेर्घ Big Ans - 2

शत्रु को प्रेम से जीते सारांश, अपनी कमाई कहानी का सारांश

**Section - IV**

पत्रलेखन : 1. मित्र को पत्र 2. छुट्टी पत्र 3. पिताजी को पत्र 4. पुस्तक विक्रेता को पत्र

**चिहनवाले दोहे और पधों को कंठस्थ करना अनिवार्य है ।**

हिन्दी में अच्छे अंक पाने के लिए सूचनाएँ :-

1. सुन्दर लिखावट
2. वर्तनी - शुध्दता और व्याकरण - शुध्दता
3. शीर्षक, उपशीर्षक
4. पत्र लेखन में विराम चिहनों के प्रधानता
5. साहित्यक भाषा का प्रयोग
6. points wise लिखना
7. भाग (Section) और प्रश्न संख्या ठीक तरीके से डालकर उत्तर लिखना
8. पाठय पुस्तक आधारित प्रश्नों में ब्लु - प्रिंट के अनुसार उत्तर देना या अधिक पढना
9. पध और गध के पाठोपरांत व्याकरण अभ्यास ठीक जानना और समझाना
10. शब्द और शब्द के बीच में, उत्तर और उत्तर के बीच में काफी जगह छोडना

**Section - V** :- उपवाचक में First Five Lessons

**Section - VI** :- दूरदर्शन, कंम्पूटर, आदर्श विध्धार्थी, खेलकूद और व्यायाम, राष्टीय त्योहार, पर्यावरण और प्रदूषण

# GETA SEMINAR on
## *Success Tips for 10th Class Students*

**ఇంగ్లీషు**

- **Mr. P.V. Rama Rao,**
ZPHS, Epurupalem.

| | | |
|---|---|---|
| Memory recall .... Questions and Answers and Poem | ... | 20 Marks |
| Reading Comprehension .... | ... | 30 Marks |
| Grammar and Usage .... | ... | 30 Marks |
| Composition .... Letter writing and hints story | ... | 20 Marks |

**<u>Difficulty Level Paper - I, PART - B</u>**

| | | | |
|---|---|---|---|
| 10 | ...Using appropriate words | ... | Q.No. 14 |
| 9 | ... Transformation of sentences | ... | 17,18,19,20 |
| 8 | ... Spelling and pronounciation | ... | 28,29 |
| 7 | ... Choosing the right words (Prepositions) | ... | 21 |
| 6 | ... Choice of words | .... | 22 |
| 5 | ... Opposites and right form of words | ... | 23,24 |
| 4 | ... Matching | ... | 15 |
| 3 | ... Correct headings | ... | 25 |
| 2 | ... Language functions | ... | 31,32,33,34 |
| 1 | ... Alphabetical order | ... | 30 |

**<u>Paper - II, PART - B</u>**

3 ... Unseen Passage (2) ..16
2 ... Unseen Passage (1) .. 15
1 ... Workbook Comprehension ..14

**<u>All things are created twice</u>**

1. Mental or first creation.
2. Physical or second creation.

# GETA SEMINAR on
# *Success Tips for 10th Class Students*

## గణితశాస్త్రము

- **Mr. T. Krishna Mohan,**
ARMHS, Perala.

1. 20 ఎక్కములు (20 Tables) వచ్చి ఉండవలెను.
2. చతుర్విద ప్రక్రియలు (+, -, x, / ) బాగా వచ్చి ఉండాలి.
3. సమస్యను సాధించడానికి steps బట్టీ పట్టరాదు. సమస్యను చదివి ఏ సూత్రాన్ని ఉపయోగించాలి అనే విషయమును అవగాహన చేసుకొని steps వ్రాయడం నేర్చుకోవాలి.
4. ప్రతి అధ్యాయము (Chapter) నకు సంబంధించిన సూత్రాలు (Principles) బాగా నేర్చుకొని ఉండవలెను.
5. Mathematics Paper - I కి సంబంధించి ప్రవచనములు – సమితులు, ప్రమేయాలు, బహుపదులలో గ్రాఫులెక్కలు (పరావలయములు) ఏకఘాత ప్రణాళికలో ఉన్న 3step లెక్కలు, శ్రేఢులు, వాస్తవ సంఖ్యలలోని కొన్ని Important లెక్కలు నేర్చుకొనవలెను. Paper - I లో ఎక్కువ మార్కులు కావలసినవారు శ్రేఢులు, బహుపదులు, వాస్తవ సంఖ్యలు పూర్తిగా నేర్చుకొనవలెను.
6. Mathematics Paper - II లో సాంఖ్యకశాస్త్రము, మాత్రికలు, గణన theory part బాగా చేయవలెను. వైశ్లేషిక రేఖాగణితములో important problems చేయవలెను. త్రికోణమితిలో "ఎత్తులు దూరాలు" లెక్కలు చేయవలెను. Paper - II లో ఎక్కువ మార్కులు కావలసినవారు వైశ్లేషిక రేఖాగణితము, త్రికోణమితి, సిద్ధాంతములు ఎక్కువగా చేయవలెను. నిర్మాణములో నేర్చుకొనవలెను.
7. **పూర్తిగా వెనుకబడిన విద్యార్థుల కోసం** ప్రవచనాలు – సమితులు, ప్రమేయాలు, గ్రాఫులెక్కలు (పరావలయాలు రెండు మోడల్స్) ఏకఘాత ప్రణాళికలో 3step లెక్కలు, మాత్రికలు, సాంఖ్యకశాస్త్రము గణనలో theory part బాగా prepare అవ్వాలి. ఇంకా చేయగలిగిన విద్యార్థులు శ్రేఢులు, వాస్తవసంఖ్యలు వైశ్లేషిక రేఖాగణితములో important problems practise చేయాలి.
8. Part-B అనగా bit paperలో ఎక్కువ మార్కులు రావలెనన్న 10 సంవత్సరముల bit papers బాగా practice చేయవలెను.
9. Bit Paper లో మంచి మార్కులు రావలెనన్న fundamentals, ప్రతి chapter కు సంబంధించిన సూత్రాలు (Principles) బాగా గుర్తుంచుకొనవలెను.

# భౌతిక - రసాయన శాస్త్రములు

- **Mr. P. Bhanu Chandra Murthy,**
ARMHS, Perala.

1. భౌతిక, రసాయన శాస్త్రములలో 25 పటాలున్నాయి. బొమ్మను బాగా గీసి భాగాలను పటం వద్దే గుర్తించాలి. 2 మార్కుల ప్రశ్నల్లోకూడా బొమ్మలు ఇస్తున్నారు. కాబట్టి చిన్న చిన్నబొమ్మలు కూడా వదలొద్దు.

2. భేధాలు వ్రాయండి? అనే ప్రశ్నలు ఖచ్చితంగా వస్తాయి. ఉదా: అభికేంద్ర, అపకేంద్ర బలాల మధ్య తేడాలు?, కాంతికణసిద్ధాంతం, తరంగ సిద్ధాంతాల మధ్య తేడాలు? మొదలైనవి.

3. సైన్స్‌లో సూత్రాల ఆధారంగా లెక్కలు చేయడం బాగా సాధనచేయాలి తప్పకుండా మార్కులు వస్తాయి. దత్తాంశం, సూత్రం, ఫలితాలకే మార్కులు.

4. అణునిర్మాణాలు, ఆకృతులు గీయండి.

5. గత ప్రశ్నాపత్రాలు, బిట్ పేపర్లు (1998 నుండి 2009 వరకు) అన్నీ సాధన చేస్తే 15 మార్కులు వస్తాయి.

6. ఒక మార్కు ప్రశ్నలకి కూడా బిట్ పేపర్లు సాధనకు పనికొస్తుంది.

7. ఏది చదివినా Text book లోనే చదవండి. బయటదొరికే మెటీరియల్స్‌ని నమ్మద్దు.

9. లెక్కల్లో గురుత్వత్వరణం విలువ $10 m/sec^2$ గా ఇస్తే తీసుకోండి. లేకుంటే $9.8 m/sec$ గా వేసి లెక్కచేయండి.

10. సూత్రాలు, ఎలక్ట్రాన్ విన్యాసాలపై దృష్టి పెట్టండి.

# GETA SEMINAR on

# *Success Tips for 10th Class Students*

## సోషల్

- **Mr. G. Ramesh,**
NR & PMHS, Chirala.

### Part - 2

1. Paper - 1 లో చరిత్ర, పౌరశాస్త్రం నుండి ప్రశ్నలుంటాయి. Paper - 2 లో భూగోళశాస్త్రం, అర్ధ శాస్త్రములనుండి ప్రశ్నలుండును ప్రతి పేపరు 50 మార్కులుండును. ఇందు 35 మార్కులకు Part - A: 15 మార్కులకు Part - B: (బిట్ పేపరు) ఉండును.
2. చరిత్రలో 4 మార్కులకు సంబంధించి జాతీయ వాద ఉద్యమాలు (మొదటి పాఠం), సామ్రాజ్యవాదం (2వ పాఠం) భారత దేశ సాంస్కృతిక వారసత్వం–మేధాపరమైన జాగృతి (6వ పాఠం) భారత దేశంలో స్వాతంత్రోద్యమం (7వ పాఠం) అధిక ప్రాధాన్యతనిచ్చి అధ్యయనం చేయాలి.
3. పౌరశాస్త్రంలో ప్రతి Lesson నుండి 4, 2 మార్కులు ప్రశ్నలు వచ్చే అవకాశమున్నది. ఒకజాతిగా భారత దేశం (1వ పాఠం) మనదేశం ఎదుర్కొను చున్న సవాళ్ళు (3వ పాఠం) లోఁది 4 మార్కులు ప్రశ్నలు చదవాలి. రవాణా విద్య (5వ పాఠం) నుండి కూడ క్రమం తప్పకుండా ప్రశ్నలు వస్తున్నాయి.
4. భూగోళ శాస్త్రంలో 4 మార్కులు సంబంధించి ఉనికి మరియు క్షేత్రియ అమరిక (1వ పాఠం) భౌతిక రూపురేఖలు–నిమ్నోన్నతాలు పరివాహం (2వ పాఠం) జనాభా నీటి పారుదల మరియు విద్యుచ్ఛక్తి (7వ పాఠం) వ్యవసాయం (8వ పాఠం) పరిశ్రమలు (10వ పాఠం) లకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి.
5. అర్ధ శాస్త్రంలో కేవలం 4 పాఠములు మాత్రమే ఉన్నాయి. కాబట్టి ప్రతి పాఠం నుండి 4, 2 మార్కుల ప్రశ్నలు వస్తాయి. ప్రధానంగా భారత దేశ ఆర్థిక వ్యవస్థ లక్షణాలు (1వ పాఠంలో) ప్రణాళికలు విజయాలు, అపజయాలు (4వ పాఠంలో) అధిక ప్రాధాన్యత ఇచ్చి చదవాలి. అర్ధ శాస్త్రంలోని అంశాలు, భావనలు పదాలను బట్టి విధానంలో కాకుండా వాటిని క్రమబద్ధంగా అర్థం చేసుకొని చదువుట ద్వారా సమాధానాలు సులభంగా వ్రాయవచ్చు.
6. గత ప్రశ్నా పత్రాలు పరిశీలించి ప్రశ్నల సరళిని అవగాహన చేసుకోవాలి. 1, 2 మార్కులు ప్రశ్నల జాబితా తయారు చేసుకొని చదవవలెను.
7. 23వ ప్రశ్నగా పేపర్ – 1 లో ప్రపంచ పటం, పేపర్ – 2 లో భారత దేశ పటంలో ప్రదేశాలు ఇవ్వబడతాయి. Map Points మొదట Pencil తో గుర్తించి, సంతృప్తి చెందిన తర్వాత పెన్నుతో మార్కు చేయవలెను. గుర్తించు ప్రదేశం పేరు, గ్రూప్, నెంబర్ తప్పనిసరి.
8. మ్యాప్‌లను గుర్తించుట ద్వారా రెండు పేపర్లు నుండి 10 మార్కులు పొందవచ్చు. కాబట్టి మ్యాప్ – ప్రదేశాలను బాగా ప్రాక్టీసు చేసి అధిక మార్కులు స్కోరు చేయవచ్చు.
9. Part - 1 లో ప్రపంచ పటం నందు ఐరోపా నందలి దేశాలు, ఇటలీ, జర్మనీ భాగాలు, సముద్రాలు, ఆఫ్రికా, అమెరికా, ఆసియా ఖండము నందలి ప్రముఖ దేశాలు – నగరాలను గుర్తించుట నేర్చుకోవాలి.
10. Part - 2 నందు భారతదేశ పటమునందు – రాష్ట్రాలు – ముఖ్యపట్టణాలు, పర్వత శ్రేణులు నదులు, ప్రాజెక్టులు, రైల్వే మండలాలు, ఓడరేవులు, విమానాశ్రయాలు, దర్శనీయ ప్రదేశాలను గుర్తించుట ప్రాక్టీసు చేయాలి.

### Part - 2

1. Part - B లో Multiple Choice Questions ఖాళీలు, జతపరచటం మొదలైన ప్రశ్నలుండును. వీటిలో 50 నుండి 60% Text Book లో ప్రతి Lesson చివరలో ఉండే ఖాళీలు, జతపరుచుట, బహులైచ్ఛిక ప్రశ్నలు నుండే వస్తాయి. వాటిని బాగా చదవాలి.
2. భూగోళ శాస్త్రంలో జనాభా వివరాలు రైల్వే మండలాలు - కేంద్రాలు, ఇనుము - ఉక్కుకర్మాగారాలు వివిధ వ్యవసాయ విప్లవాలు, నౌకా నిర్మాణ కేంద్రాలు, ఓడరేవులు, వివిధ పోస్టల్ సర్వీసుల సమాచారాన్ని రూపొందించుకోవాలి.
3. ప్రముఖ వ్యక్తులు - వారి బిరుదులు వారి రచనలు, వారి పత్రికలు వారి దేశముల వివరాలు పట్టికలుగా తయారుచేసుకోవాలి. అలాగే ప్రముఖల సంఘటనలు – సంవత్సరాలు, స్వాతంత్ర్యోద్యమ ఘటనలు మొదలైనవాని జాబితా తయారుచేసుకొని చదవాలి.
4. అన్ని భాగాల నుండి Abbreviation ఒక చోట వ్రాసుకుని ప్రాక్టీసు చేయాలి. సుమారు 30వరకు ఉంటాయి.
5. కరెంట్ ఎఫైర్స్ భాగం నుండి ప్రస్తుత ప్రణాళిక సంఘ అధ్యక్ష – ఉపాధ్యక్షులు, UNO ప్రధాన కార్యదర్శి, ఎన్నికలసంఘ ప్రధాన కమీషనర్, హైకోర్టు, సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తులు, కేంద్ర (ఆర్థిక, రైల్వే, మానవ వనరులు) మంత్రులు, రాష్ట్ర (ఆర్థిక, విద్య) మంత్రుల పేర్లు తెలుసుకోవాలి.

# GETA SEMINAR on
## *Success Tips for 10th Class Students*

## మరికొన్ని సూచనలు...

1. పరీక్ష సమయాల్లో 6 గంటలు తగ్గకుండా నిద్రపోవాలి.
2. తెల్లవారు జామున లేచిన వెంటనే సుమారు 1 1/2 లీ. నీరు త్రాగండి.
3. నూనెవస్తువులు, బయట దొరికే తిండి పదార్థాలు తినవద్దు.
4. పరీక్ష హాల్లో తలనొప్పిగా ఉంటే చాక్లెట్ చప్పరించండి. గ్లూకోజ్ సరిగా అందకపోతే మెదడు సరిగ్గా పనిచేయదు.
5. తోటి విద్యార్థులతో చర్చించడం, ఒకరికొకరు ప్రశ్నలకు జవాబులు చెప్పుకోవడం, చదివిన దాన్ని చూడకుండా రాసి సరిచూసుకోవడం ప్రిపేర్ అయ్యే వారికి మంచిది.
6. గత ప్రశ్నాపత్రాలలోని Bit Papers, Model Papers ప్రాక్టీసు చేయాలి.
7. రెండు మంచి పెన్నులు, పెన్సిల్స్, ఎరేజర్, షార్ప్నర్, స్కేలు వెంటబెట్టుకొని పోవడం మరవద్దు.
8. జవాబు పత్రాల్లో కొట్టివేతలు లేకుండా వ్రాయాలి. ఒక వేళ కొట్టి వేయాల్సి వస్తే 'X' మార్కు పెట్టి దానిపై ఇన్విజిలేటర్ సంతకం తీసుకోండి. ప్రశ్న నెంబరు సరిగ్గా వేయండి. ఎన్ని మార్కులకు అడిగితే అలాగే వ్రాయండి. సమయ పాలన పాటించండి.